క్లుప్తంగా

తెయూలో రెండోరోజు మూట్‌కోర్టు



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో ఎల్‌ఎల్‌బీ ఫైనలియర్ విద్యార్థులకు మంగళవారం రెండోరోజు మూట్ కోర్టు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా నిజామాబాద్ సీనియర్ న్యాయవాది రామాగౌడ్, ఇంటర్నల్ ఎగ్జామినర్‌గా స్రవంతి వ్యవహరించారు. న్యాయ కళాశాల ప్రిన్సిపాల్, హెచ్‌వోడీ కే.ప్రసన్న రాణి, అకడమిక్ కన్సల్టెంట్ ఎం.నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం



మోపాల్: మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరు సీసీ కెమెరాలను మంగళవారం సీఐ వెంకట్‌నారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలను గ్రామాల్లో ఏర్పాటు చేసుకుంటే నేరాలు అదుపు చేయవచ్చని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్సై రాము, సర్పంచ్ లహసీయమోహన్, వీడీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో మందులు అందుబాటులో ఉంచాలి

డిచ్‌పల్లి: ప్రభుత్వ క్లస్టర్ ఆస్పత్రిలో సీజనల్ వ్యాధులకు సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా ఉపాధ్యక్షుడు సాయినాథ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట పీవైఎల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రిలో మందులు లేక రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. అనంతరం ఆస్పత్రి డాక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు నర్సయ్య, భాస్కర్, గంగాధర్ పాల్గొన్నారు.

29న చలో హైదరాబాద్



ధర్పల్లి: కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 29న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ పేర్కొన్నారు. ఈమేరకు మండలకేంద్రంలో మంగళవారం కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో చేపట్టే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘ ప్రతినిధులు సునీత, నవిత, లక్ష్మి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మైనారిటీ ప్రాంతాలకు నిధులు కేటాయించాలి



ఖలీల్‌వాడి: మైనారిటీల ప్రాంతంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, యువకులకు రుణాలు అందించాలని మైనార్టీ కాంగ్రెస్ నేత సయ్యద్ కైసర్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఆయన నగరంలో మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణిని కలిసి వినతి పత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాద ప్రాంతాల పరిశీలన

ఖలీల్‌వాడి: జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను అదనపు డీసీపీ జయరామ్ మంగళవారం పరిశీలించారు. అనంతరం రోడ్డు మధ్య లో బోల్డర్స్‌ను ఏర్పాటు చేయించారు. బాసర జోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, ఇన్‌చార్జి సీపీ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆయన నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పరిశీలించి, నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. వర్ని–బాన్సువాడ రహదారి, సారంగపూర్–జాన్కంపేట్–బోధన్ రహదారిలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు అదనపు డీసీపీ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తదితరులు ఉన్నారు.

టీజీవీపీలో చేరిక

నిజామాబాద్‌అర్బన్: నగరంలో మంగళవారం పలువురు విద్యార్థులు తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ)లో చేరారు. టీజీవీపీ అధ్యక్షుడు కల్యాణ్, నగర అధ్యక్షుడు అఖిల్ తదితరులు ఉన్నారు.

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

- ఇబ్బందుల్లో నగరవాసులు
- పట్టించుకోని అధికారులు

ఖలీల్‌వాడి: నగరంలోని రద్దీగల ప్రాంతాలలో రోడ్డు పైనే షాపుల ముందు వాహనాలను నిలిపివేయడంతో ఇతర వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని తిలక్‌గార్డెన్ నుంచి నెహ్రూపార్క్ వరకు రోడ్డు ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో పాటు వాహనాల ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. అయినా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

బస్టాండ్ ప్రాంతంలో..

నగరంలోని బస్టాండ్ ప్రాంతంలో ఆటోలు రోడ్డుపై ఉండటంతో ఇతక వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా ట్రాఫిక్ పోలీసులు వాటిని నియంత్రించడం లేదనే విమర్శలు ఉన్నాయి. రోడ్డుపైనే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుంచి హరిచరణ్ మార్వాడీ స్కూల్ వరకు నిలిచిపోతున్నాయి. ఆటువైపు పోలీసులు గాని ట్రాఫిక్ సిబ్బంది గాని పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. వాహనదారులకు చలాన్ వేయడంలో శ్రద్ధ చూపుతున్న ట్రాఫిక్ పోలీసులు, ట్రాఫిక్‌ను నియంత్రించడంలో చూపించడం లేదని నగర ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా నగర పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది స్పందించి నగరంలో ట్రాఫిక్ సమస్యను, ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్‌ను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.



నగరంలో దుకాణాల ఎదుట రోడ్డుపై నిలిపిన వాహనాలు

ట్రాఫిక్‌ను నియంత్రించాలి..



నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉంది. ఆటోలను రోడ్లపైనే నిలపడంతోపాటు, పండ్ల బండ్ల నిర్వాహకులు తమ బండ్లను రోడ్లపై ఏర్పాటు చేస్తున్నారు. అయినా పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. బస్టాండ్ ప్రాంతంలో ఆటోలను నియంత్రించి వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలి.

– లింబాద్రి, నిజామాబాద్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం





కేశ్‌పల్లిలో కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న భూపతిరెడ్డి.. కాంగ్రెస్‌లో చేరిన యువకులు

జక్రాన్‌పల్లి: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని కేశ్‌పల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ, పల్లె పల్లెకు భూపతిరెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి రైతుకు ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షల రుణాలను మాఫీ చేస్తామన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్, వసంత్‌రావు, వినోద్, అరు ణ్, రవి, అక్బర్, రమణరెడ్డి, లింగన్న, ప్రణయ్‌కుమార్, పీర్‌సింగ్, రాజేష్, సాయికుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

33శాతం రిజర్వేషన్‌పై కవిత సమాధానం ఇవ్వాలి

ఖలీల్‌వాడి: సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టులో మహిళలకు 33 శాతం ఇవ్వకుండ కేవలం ఏడుగురికి ఇవ్వడంపై ఎమ్మెల్సీ కవిత సమాదానం చెప్పాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుతో మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో ధర్నా చేశారన్నారు. కానీ బీఆర్‌ఎస్ పార్టీ మహిళలకు ఏడు సీట్లే ఇవ్వడంపై కవిత మహిళలకు సమాధానం చెప్పాలన్నారు. నాయకులు ఓమయ్య, రఘురాం పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌బీవీఆర్‌ఆర్ జయంతి



సుభాష్‌నగర్: నగరంలో మంగళవారం తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకట్ రామ్‌రెడ్డి(ఆర్‌బీవీఆర్‌ఆర్) జయంతిని ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అంతరెడ్డి విజయ్ పాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్కం మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి సేవలను కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శి మేక బాగారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈగ రమేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు గంగారెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ విజయానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ ఎమ్మెల్యే తరంగ గోగోయ్

సిరికొండ: వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అస్సాం రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే తరంగ గోగోయ్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పార్టీ మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని తూంపల్లి గ్రామం నుంచి మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కులాచారి దినేష్‌కుమార్, మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం మండలాధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి రామస్వామి, అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, సాయాగౌడ్, లింబాద్రి, సంజీవ్‌రెడ్డి, శ్రీనివాస్, బాబురావు, రాజు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ విజయానికి విస్తృతంగా ప్రచారం చేయాలి



ఖలీల్‌వాడి: జిల్లాలో బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి లాయర్లు కృషి చేయాలని పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ దాదన్నగారి మదుసూధన్‌రావు, సీనియర్ న్యాయవాదులు ఈగ గంగారెడ్డి, రాజారెడ్డి, ఎస్‌ఎల్ శాస్త్రి, కర్తన్ గణేష్, సదర్శన్ రెడ్డి తెలిపారు. జిల్లా కోర్టులో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. శాసనసభ అభ్యర్థుల ప్రచారంలో లీగల్ సెల్ విస్తృతమైన ప్రచారం నిర్వహిస్తుందని, గడప గడపకు ప్రభుత్వ సంక్షేమం పథకాలకు తీసుకువెళ్లాలని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు రత్నాకర్ రెడ్డి, సుదర్శన్ రావు, బంటు వసంత్, మాధురి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

ఖలీల్‌వాడి: మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచాలని పర్మినెంట్, ఎన్‌ఎంఆర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ..12వ పీఆర్సీ అమల్లోకి వచ్చినా, కార్మికుల వేతనాలు పెరగలేదని, ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, నాయకులు హనుమాండ్లు, నరసమ్మ, సాయి, బాలాజీ, కిషోర్, గోపి, సుజాత పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన నేతలు



సిరికొండ: ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మంగళవారం హైదరాబాద్‌లో సిరికొండ మండల బీఆర్‌ఎస్ నాయకులు కలిశారు. ఎమ్మెల్యే టికెట్ వచ్చినందుకు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీపీ సంగీతరాజేందర్, వైస్ ఎంపీపీ రాజన్న, సంతోష్‌రెడ్డి, అన్సర్ పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా దండు శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆయనకు నియామకపత్రం అందజేశారు. రాష్ట్ర నాయకులు గుజ్జు కష్ణ,టి రాజ్ కుమార్ ,బీసీ విద్యార్థి నాయకులు పైశ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు సాహితీ చక్రవర్తి అవార్డు



నిజామాబాద్ సిటీ: ప్రముఖ కవి, తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌కు సాహితీ చక్రవర్తి అవార్డును ప్రకటించినట్లు విజయవాడ మానస సాహిత్య సాంస్కృతిక అకాడమీ అధ్యక్షుడు బ్రహ్మానందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26 నిర్వహించే అకాడమీ 22వ వార్షికోత్సవం సందర్భంగా అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

పేదల కోసం పనిచేసే పార్టీ బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ మునిరాజ్

సుభాష్ నగర్: దేశంలోని పేదల కోసం పని చేసే పార్టీ బీజేపీ మాత్రమేనని బెంగుళూరు నార్త్ ఎమ్మెల్యే ఎస్ మునిరాజ్ పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం వినాయక్ నగర్ మండల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేదల కోసం బీజేపీ నిరంతరం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి విచ్చలవిడిగా ఉండేదన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో ఒక్క స్కాం కూడా లేదన్నారు. నాయకులు బూత్ స్థాయి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగర వేసేందుకు అందరూ కష్టపడి ముందుకు నడవాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన సాగుతుందన్నారు. కేసీఆర్‌ను ఇంటికి పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. నాయకులు లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, పంచరెడ్డి లింగం, మండల అధ్యక్షులు సుక్క మధు, నారాయణ యాదవ్, స్వామి యాదవ్, బిఆర్ శివ ప్రసాద్, బంటు రాము, కిషోర్ పాల్గొన్నారు.

కల్తీలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సంఘ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: సమాజంలో కల్తీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కల్తీల నివారణకు కృషి చేయాలని రాష్ట్ర సంఘం నేషనల్ కన్వీనర్ సింపుల్ తాయిరాథోడ్, వినియోగదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబు రాథోడ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం కంజుమర్ ఫోరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'జాగో గ్రహక్ జాగో' అనే నినాదంతో సమాజంలో ప్రజలను కల్తీపై అప్రమత్తం చేయడమే సంఘం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలు కల్తీని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే సమాజంలో వివిధ రకాల వస్తువుల కల్తీని అరికట్టవచ్చన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. తెలంగాణ వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన భుజంగ లింగం నియమితులయ్యారు. జనరల్ సెక్రటరీగా మొహమ్మద్ హజార్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కందకుర్తి రామకృష్ణ గుప్తా, వైస్ ప్రెసిడెంట్‌గా ఆర్కే గుప్తా, జాయింట్ సెక్రటరీగా సాయికిరణ్, సభ్యులుగా రాములు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా రామిరెడ్డి నియమితులయ్యారు. అనంతరం కమిటీ సభ్యులను సన్మానించారు.

రోటరీ జేమ్స్ సేవలు విస్తరించాలి



దుబ్బ పాఠశాలలో తరగతి గదిని ప్రారంభిస్తున్న రోటరీ గవర్నర్ బుసిరెడ్డి శంకర్

నిజామాబాద్ సిటీ: రోటరీ జేమ్స్ సేవలను మరింత విస్తరింపచేయాలని రాష్ట్ర రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ బుసిరెడ్డి శంకర్ అన్నారు. నిజామాబాద్ జిల్లాలో మంగళవారం ఆయన పర్యటించి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ కొత్త క్లబ్ అయినప్పటికీ సమాజంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ రోటరీ డిస్ట్రిక్ట్‌లో మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించిందని అన్నారు. జేమ్స్ అధ్యక్షుడు భూలోకం విజయ కాంతారావు మాట్లాడుతూ.. సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం క్లబ్ రికార్డులను పరిశీలించి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాసరావు, కార్యదర్శి వీరబ్రహ్మం, ప్రాజెక్ట్ చైర్మన్ గౌరీశంకర్, సభ్యులు రంజిత్‌సింగ్ ఠాగూర్, పద్మ శ్రీనివాస్, సూర్య ప్రకాష్, గిరీష్ కుమార్, కులకర్ణి పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల అందజేత



సెల్‌ఫోన్‌లు అందిస్తున్న ఎస్సై రవీందర్

ఖలీల్‌వాడి: నగరంలోని ఆరోటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల పలువురు సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. దీంతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు మంగళవారం ఫోన్లను గుర్తించి, బాధితులకు అందజేశారు. ఎస్సై రవీందర్ తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,750	వెండి (కిలో)	76,200
22 క్యారెట్స్	56,447		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	45	60
జీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
జీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	25	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జైలర్(తెలుగు)- 1.10.4.20.7.30. 10.40
స్క్రీన్-2	భోళాశంకర్-10.30.4.20. 10.30
	గదర్-2(హిందీ) -7.30.
స్క్రీన్-3	గదర్-2(హిందీ) -1.10.4.20.10.30
	భోళాశంకర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గాంఢీ(తెలుగు)-10.00
	రఘువరన్-బిటెక్(తెలుగు)-01.20
	జైలర్(తెలుగు)-4.10
	డీడీ రిటర్న్స్(తెలుగు)-7.35
	గదర్-2(హిందీ)-10.20
స్క్రీన్-2	గదర్-2(హిందీ)-12.00
	జైలర్(తెలుగు)- 3.35.6.35.10.00
స్క్రీన్-3	జైలర్(తెలుగు)- 10.00
	ఫిజ్జా 3 ది మమ్మీ(తెలుగు)-1.25
	బ్లూ బెటల్(ఇంగ్లీష్)-4.25.10.30
	గదర్-2(హిందీ)-7.15
స్క్రీన్-4	బ్లూ బెటల్(తెలుగు)-10.10
	ప్రేమ్‌కుమార్(తెలుగు)-1.00
	భోళా శంకర్(తెలుగు) -4.10
	మిస్టర్ ప్రెగ్నెంట్(తెలుగు)-7.30
	ఓఎంజీ-2(హిందీ)-10.30
దేవి	రఘువరన్-బిటెక్(తెలుగు)- 8.00.2.15
	యోగి(తెలుగు)- 6.00. 9.15
నటరాజ్	గదర్-2(హిందీ)
లలితామహల్	భోళా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)

సంక్షిప్తం

డీఎస్పీ ఆవిర్భావ సభకు తరలిరావాలి

జక్రాన్‌పల్లి: నిజామాబాద్‌లో ఈ నెల 24న నిర్వహించనున్న ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభకు సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని డీఎస్పీ ప్రచార కమిటీ సభ్యుడు మహేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సభకు ముఖ్య అతిథిగా డీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారధన్ మహారాజ్ రానున్నట్లు తెలిపారు.

ముదక్‌పల్లిలో వైద్య శిబిరం

మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి గ్రామంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. సర్పంచ్ రాగుల సుజాత, ఉపసర్పంచ్ సాంబయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్‌అర్బన్: నాగారంలో మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నల్గొండ జిల్లాలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడంతో వారు నగరంలో నిరసన వ్యక్తం చేశారు. అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, వేణు, గణేష్, సాయి, రాహుల్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఓ బాధిత కుటుంబానికి వైద్యచికిత్స కోసం మంగళవారం శ్రీలక్ష్మీచేయూత సేవా సమితి సభ్యులు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కోశాధికారి భూషణ్‌చారి, లక్ష్మణ్, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాలలకు బీఆర్‌ఎస్ అన్యాయం

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలకు బీఆర్‌ఎస్ పార్టీ తీరని అన్యాయం చేసిందని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మాలల జనాభా ప్రాతిదికన 7 సీట్లు మాత్రమే కేటాయించడం సరికాదన్నారు. మాలమాదిగలకు సమానంగా సీట్లు కేటాయించాలన్నారు.

నేడు నుడా చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవం

నిజామాబాద్‌నాగారం: నుడా చైర్మన్‌గా ఈగ సంజీవ్‌రెడ్డి నేడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. జిల్లా కేంద్రంలోని నుడా కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 12.00గంటలకు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యేలు బిగాల, జీవన్‌రెడ్డి, షకీల్, జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు హాజరుకానున్నారు.

నేడు మండల సమావేశం

సిరికొండ: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సంగీతరాజేందర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన తెలిపారు.

సామాజిక కార్యకర్తపై ఫిర్యాదు

నిజామాబాద్‌నాగారం: ఒక న్యూస్ చానెల్ ఎడిటర్ అని చెప్పుకుంటు ఇబ్బందులకు గురిచేస్తున్న ఆర్టీఏ సామాజిక కార్యకర్త కట్ట నరేష్‌నాయక్‌పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు మంగళవారం ఆదివాసి నాయకపోడు సేవా సంఘం నాయకులు విన్నవించారు. సంఘం ప్రధానకార్యదర్శి గంగా సాయన్న, సభ్యులు గంగాధర్, పవన్‌కుమార్, తదితరులు ఉన్నారు.